మన
# ప్రజా అక్షర న్యూస్

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

TEL TEL - 20684





DIGITAL DAILY NEWS PAPER | 30 ఆదివారం,మార్చి 2025 | సంపుటి : 02 | సంచిక : 38 | పేజీలు :08

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM , VIJAYAWADA, VISHAKAPATNAM, TIRUPATHI





# రవీంద్రభారతిలో ఉదయం పంచాంగ శ్రవణం

**హైదరాబాద్,మార్చి29(ప్రజా అక్షరం):**

విశ్వావసు ఉగాది వేడుకలు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పదిగంటలకు రవీంద్రభారతిలో జరుగనున్నాయి. ఈ మేరకు సాంస్కృతిక శాఖ ఏర్పాట్లు చేసింది. పంచాంగ శ్రవణంతో పాటు, ఉగాది పురస్కారాలను సిఎం రేవంత్ రెడ్డి అందచేయనున్నారు. వివిధ రంగాలకు చెందిన వారికి ప్రభుత్వం పురస్కారాలు ప్రకటించింది. ఉగాది వేడుకల నిర్వహణ గురించి వివిధ శాఖల అధికారులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్ చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి, గౌరవ మంత్రివర్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతికుమారి , ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ, పంచాగ శ్రవణం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.. ఇదిలావుంటే ఉగాదిని పురస్కరించుకుని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ఇతర నాయకులు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. విపక్షనేత మాజీ సిఎం కెసిఆర్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

**ఉగాది పురస్కారాలు అందచేయనున్న ప్రభుత్వం**

**ఉగాది శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి**



- భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు
- ఇప్పటికే వేయి దాటిన మృతుల సంఖ్య
- ముమ్మరంగా సహాయక చర్యలు
- భారత్ సాయం అందచేత...

# మయన్మార్‌లో వరుస భూకంపాలు

## ఆపరేషన్ బ్రహ్మగా నామకరణం

# 1600 పైగా మృతి




**న్యూఢిల్లీ,మార్చి29 (ప్రజా అక్షరం):**

మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. మయన్మార్‌లోని ఓ ప్రాంతంలో భూకంపం తర్వాత భూమిలో నుంచి నీళ్లు ఉబికి వస్తుండటం విస్మయానికి గురిచేసింది. ఒక్కోసారి వందల అడుగులు బోరు వేసినా దొరకని నీళ్లు భూకంపం దెబ్బకు పొంగుకుంటూ వస్తున్నాయని ఈ వీడియో చూసిన వాళ్లంతా నోరెళ్లబెట్టారు. అయితే.. భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలెలో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జ్ కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు-, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు-అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

**- సిఎం సుఖ్విందర్ సమక్షంలో ఎంవోయూ - నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి**

**సిమ్లా,మార్చి29(ప్రజా అక్షరం):**



తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్‌కు అంతరాయం లేకుండా అసవరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటి సిఎం భట్టి అన్నారు.

# బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

**హైదరాబాద్, మార్చి29(ప్రజా అక్షరం):**



బీసీల రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కామారెడ్డిలో శనివారం బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీలకు దక్కలేదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. మొట్టమొదటి సారిగా రవీందర్ యాదవ్‌ను కేసీఆర్ వీసీగా నియమించారని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. అడ్వొకేట్ జనరల్‌గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్‌ను నియమించిన ఘనత కేసీఆర్‌దని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిందని.. దాంతో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని అన్నారు.

**నాడు బీసీలకు బీఆర్ఎస్ పెద్దపీట.. పలు ఉన్నత స్థానాలు మోసం చేస్తే గుణపాఠం తప్పదు**

# సన్నబియ్యం పంపిణీ

## చారిత్రాత్మక నిర్ణయం

**సూర్యాపేట,మార్చి29(ప్రజా అక్షరం):**



దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# నూతన సిసి రోడ్ పనులు ప్రారంభం

**గోదావరిఖని మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మండలాల కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో 4లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులు ప్రారంబించినారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతు గడిచిన సంవత్సర కాలం లో డెవలప్మెంట్ ఫండ్ నిధులతో నాలాలు 3 లక్షల 60 వేల రూపాయలతో, 50 లక్ష లతో పోచమ్మ గుడి దగ్గర నుండి పెద్దరాపు సీ.సీ రోడ్డు, స్మశాన వాటిక 15 లక్ష తో సీసీ రోడ్డు, 7.50 లక్ష లతో మిషన్ భగీరథ పైపు లైన్ పనులు తో పాటు అదేవిధంగా నాలాలతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగిందని గాదె సుధాకర్ తెలియజేస్తూ, ప్రజలు నమ్మకంతో భారీ మెజారిటీతో గెలిపించిన స%శీ%ధర్బంగా అంతే నిబద్ధతతో ప్రజల మౌలిక వసతుల రూపకల్పనకు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ నిబద్ధతతో పనిచేస్తున్నారని, ఆయన చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల ప్రజల హృదయాలను గెలుచుకున్నాడని,రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేపడతామని ఈ సందర్భంగా గ్రామ ప్రజలంతా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సేవల పట్ల ప్రజలంత హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్, గ్రామ అధ్యక్షులు మర్రి రాజ్ కుమార్,మంతెన రాజయ్య( గిరిని),మండల మహిళా ఉప అధ్యక్షురాలు ఐలవేణి అనసూర్య,ఐలవేణి లక్ష్మి, పిట్టల మంజుల,మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంతెన మహేందర్,ఫీల్డ్ అసిస్టెంట్ ఉప్పులేటి పవన్,ఐలవేణి భీమయ్య గెల్లు కుమార్,మెరుగు రవి,నంది సంతోష్ విలేకరి తదితరులు పాల్గొన్నారు.



# జె వై జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**భువనగిరి రూరల్ మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):**

తుక్కాపూర్ గ్రామానికి చెందిన కోళ్ల క్రాంతి గౌడ్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే తక్షణమే స్పందిస్తూ వైద్య ఖర్చులకోసం జె వై జి ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యశీల్ గౌడ్ వారి కుటుంబానికి 10వేలు ఆర్థిక సహయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి నల్లమాస సత్యనారాయణ %దీ=ూ% సీనియర్ నాయకులు ఎదునూరి వెంకయ్య రాచకొండ పాండు మర్రి మల్లారెడ్డి యువజన నాయకులు రాసాల లింగస్వామి యాదవ్ రసాల శరత్ మాకోలు భాను రాళ్ల బండి నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు



# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు పెంచాలి.

## బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్

**యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 29:**

తెలంగాణలో నిరుద్యోగ యువత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల గడువును పొడిగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డా. ర్యాకల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే మూడు రోజులు ప్రభుత్వం సెల వు దినములు కావడంతో కొంతమంది అర్హులైన వారికి సరైన సర్టిఫికెట్స్ కులం, ఆదా య ధ్రువీకరణ పత్రములకొరకు అర్జీలు చేసుకొని ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం చొరవ చూపి అప్లికేషన్స్ అందరు చేసుకొనేలా సమయం పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.



# దేహదారుఢ్యానికి క్రీడలు దోహదం..

## -దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి..

**దేవరకద్ర, మార్చి 29 (ప్రజా అక్షరం న్యూస్)**

దేహదారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో జిఎంఆర్ గోల్డ్ క్రికెట్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై టోర్నమెంట్ ను టాస్ ఎగరేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ప్రతి ఒక్కరు క్రీడలకు ప్రాధాన్య ఇవ్వడానికి ప్రయత్నించాలన్నారు. క్రీడారంగం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. మట్టిలోని మాణిక్యాలను వెలికి తీయడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని టోర్నమెంట్ కు హాజరైన క్రీడాకారులు పరిచయం చేసుకున్నారు. -ఆకట్టుకున్న ఎమ్మెల్యే బ్యాటింగ్.. కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం జిఎంఆర్ గోల్డ్ క్రికెట్ కప్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కాసేపు క్రికెట్ ఆడి అందరి దృష్టి ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆయా గ్రామాలకు చెందిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బడ్జెట్ సవరించాలి రూ:25 వేల కోట్లకు పెంచాలి.

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వృత్తిదారులకు ఇచ్చిన హామీలు అమలు కై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం

## పైళ్ల ఆశయ్య. రాష్ట్ర కో-కన్వీనరు

**రామన్నపేట మార్చి 29 (నోముల శంకర్) ప్రజా అక్షరం ప్రతినిధి**

, తెలంగాణ చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో దుంపల మల్లారెడ్డి ట్రస్టు భవనంలో బోలగాని జయరాములు అధ్యక్షతన జరిగిన బీసీ బడ్జెట్ సవరించాలని, రూ:25 వేల కోట్లకు పెంచాలని, ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా చేతి వృత్తుదారులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కో- కన్వీనర్ పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పొందుపరిచిన హామీలను అధికారంలోకి వచ్చి ఆరు నెలల లోపే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని అధికార వచ్చి ఏడాది పూర్తయినా కూడా ఏ ఒక్క హామీ అమలు చేయకుండా వెనకబడిన తరగతుల సంక్షేమని గాలికి వదిలిందని ఆశయ్య విమర్శించారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీ సంక్షేమానికి రూ: 11,405 కోట్లు మాత్రమే కేటాయించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం యాట 20వేల కోట్లు కేటాయిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడానికి వెంటనే బీసీ బడ్జెట్ సవరించి బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ ఫెడరేషన్లు సుమారు 20 పైగా ఏర్పాటు అయినటువంటి వాటికి పాలకవర్గా లేక ఫెడరేషన్ అన్ని కూడా నిర్లక్ష్యంగా ఉన్నాయని. బీసీ, ఎంబీసీ కార్పొరేషన్లకు దరఖాస్తు చేసినటువంటి వారందరికీ రూ:10 లక్షల వరకు వ్యక్తిగతరు రుణాలు అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, వివిధ సొసైటీలకు రుణాలు 30 లక్షల వరకు అందించాలని, గీత,చేనేత కార్మికులకు ఇతర వృత్తిదారులందరికీ పెన్షన్లు పెంచుతామని ప్రభుత్వ విచ్చిన హామీని మరియు గీత కార్మికులకు సొసైటీలకు ఐదు 5ఎకరాల స్థలం, రెండో విడత గొర్రెల పంపిణీ, చేనేత రజక,క్షౌర,మత్స్యకారులకు ఇతర వివిధ వృత్తిదారులకు, సంచార జాతులు సంక్షేమానికి ప్రభుత్వ వచ్చిన హామీలను అమలు చేయాలని



రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలి ఆశయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల జిల్లా కన్వీనర్ బొలగాని జయరాములు.మాజీ జిల్లా కన్వీనర్ మాటూరి బాలరాజు, గొర్ల మేకల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దయ్యాల నరసింహ, మద్దెపురం రాజు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ ,క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదం విష్ణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేశం, మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పోతర బోయిన సత్యనారాయణ ,వృత్తి సంఘాల నాయకులు దూపటివెంకటేష్, గాజుల ఆంజనేయులు, ముదిగొండ కృష్ణ,అంతటి అశోక్, అవనిగంటి స్వామి, వడ్డేమాన్ రవి ,కట్ట మల్లేశం, ఎల్లంల సత్యనారాయణ, పాండాల మైసయ్య, పాక జహంగీర్ ,ఎరుకల బిక్షపతి, సిరికొండ దేవదాస్ ,మచ్చ భాస్కర్ ,మధ్యపురం బాల నరసింహ, కొక్కొండ లింగయ్య, గడ్డమీది సోములు. వడ్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు ఇట్లు: బోలగాని జయరాములు జిల్లా కన్వీనర్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ

# షడ్రుచుల సమ్మేళనం 'ఉగాది'- పురాణాల ప్రకారం పండుగ విశిష్టత ఇదే!


## ఉగాది పచ్చడి, పండుగ విశిష్టత మీ కోసం!

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది నేడే

**నారాయణపేట , మార్చి 29**

**( ప్రజా అక్షరం ప్రతినిధి )**

తెలుగువారికి ఎంతో ఇష్టమైన ఉగాది పండుగకు ఆ పేరెలా వచ్చిందో తెలుసా? ఉగాది పండుగ జరుపుకోవడం వెనుక ఉన్న పురాణ కథను ఎప్పుడైనా విన్నారా? ఉగాది రోజు మాత్రమే చేసే ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం విశిష్టతను గురించి ఈ కథనంలో తెలుసుకుందాం. 'యుగానికి ఆది' - ఉగాది ఉగాది అంటే యుగానికి ఆది అని అర్థం. అందుకే ఈ పండుగకు యుగంఆది యుగాది లేదా ఉగాది అని పేరు వచ్చింది. తెలుగు పంచాంగం ప్రకారం వచ్చే చైత్ర శుద్ధ పాడ్యమి నాడు కృత యుగం ప్రారంభమైంది కాబట్టి ఆనాటి నుంచి చైత్రశుద్ధ పాడ్యమి రోజున మనం ఉగాదిగా జరుపుకుంటాం. కాలక్రమేణా అదే ఉగాది పండుగ అయింది. ఉగాది పండుగ వెనుక ఉన్న పురాణ గాథ శ్రీ మహావిష్ణువు వేదాలను అపహరించిన సోమకుని వధించి ఆ వేదాలను బ్రహ్మ దేవునికి అప్పగించిన శుభ తరుణాన్ని పురస్కరించుకొని విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చిందని పురాణప్రతీతి. సృష్టికి ఆది ఉగాది అలాగే చైత్ర శుక్ల పాడ్యమి నాడు ఈ విశాల విశ్వాన్ని బ్రహ్మ దేవుడు సృష్టించాడు కాబట్టి బ్రహ్మ సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడుతుందని కూడా పెద్దలు అంటారు. ప్రకృతి పండుగ ఉగాది పండుగ వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే ఈ ఉగాది పండుగ ప్రధానంగా ప్రకృతి పండుగ. శిశిరంలో ఆకులు రాలిపోయి మోడుగా మారిన చెట్లన్నీ వసంతం రాగానే కొత్త చిగుళ్లు తొడిగి ప్రపంచమంతా పచ్చగా మారి ప్రకృతి కాంత పరవశించే సమయంలో జరుపుకునే పండుగ ఈ ఉగాది. ఉగాది పండుగ శోభ ఉగాది పండుగ రోజు వేకువనే నిద్ర లేచి అభ్యంగన స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించాలి. మామిడి తోరణాలు, పూల మాలలతో ఇంటి గుమ్మాలను అలంకరించాలి. పూజా మందిరాన్ని శుభ్రం చేసుకుని గణపతి, లక్ష్మీదేవిని, ఇష్టదైవాన్ని, కుల దైవాన్ని ప్రతిష్ఠించుకోవాలి. దీపారాధన చేసి అష్టోత్తర శతనామాలతో ఇష్టదైవాన్ని పూజించాలి. ఈసారి ఉగాది ఆదివారం వచ్చింది కాబట్టి ఈ రోజు సూర్యునికి అర్ఘ్యం ఇవ్వడం, ఆదిత్య హృదయం పారాయణ చేయడం వలన మంచి ఆరోగ్యం చేకూరుతుందని విశ్వాసం. షడ్రుచుల ఉగాది పచ్చడిలో అంతరార్థం ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి. తీపి, కారం, చేదు, పులుపు, వగరు, ఉప్పు వంటి షడ్రుచుల సమ్మేళనమే ఈ ఉగాది పచ్చడి. ఇందులో తీపి కోసం బెల్లం, వగరు కోసం అప్పుడే వస్తున్న లేత మామిడి పిందెలు, పులుపు కోసం చింతపండు, రుచి కోసం ఉప్పు, చేదు కోసం లేత వేప పువ్వులు, కారం కోసం పచ్చి మిరపకాయలు వేసి ఈ ఉగాది పచ్చడిని తయారు చేస్తారు. ఇలా పచ్చడి చేసుకోవడం వెనుక గల అంతరార్థం ఏమిటంటే ఈ సంవత్సరమంతా మన జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరించగల స్థిత ప్రజ్ఞతను సాధించడమే! ఉగాది పచ్చడిని దేవుని వద్ద ఉంచి పూజ చేసి, పిండి వంటలు, మహా నైవేద్యం సమర్పించాలి. అనంతరం కుటుంబ సభ్యులంతా మొదటగా ఉగాది పచ్చడి స్వీకరించాలి. అనంతరం బంధుమిత్రులతో కలిసి విందు భోజనాన్ని ఆరగించాలి. ఉగాది పచ్చడిలోని శాస్త్రీయత మన పండుగలు, ఆచారాలు సంప్రదాయాల వెనుక ఎంతో శాస్త్రీయత దాగి ఉంటుంది. ఆరోగ్యపరంగా చూస్తే వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే కొన్ని రకాల వ్యాధులకు విరుగుడు ఈ వేపపువ్వు వేసి చేసిన ఉగాది పచ్చడి. వసంత ఋతువుకు శోభనిచ్చే కోకిల గానం మామిడి చెట్టుకు కొత్తగా వస్తున్న మావి చిగురులు తిని కమ్మగా గానం చేసే కోయిల గానం వసంత ఋతువు ఆరంభాన్ని తెలుపుతుంది. సకల పాపహరణం పంచాంగ శ్రవణం ఇక ఉగాది సాయంత్రం తెలుగు రాష్ట్రాలలోని అన్ని ఆలయాల్లో పంచాంగ శ్రవణం కన్నుల పండుగగా జరుగుతుంది. పంచాంగ శ్రవణం ద్వారా నూతన సంవత్సరంలో గ్రహగతులు ఎలా ఉన్నాయి, దేశంలో పంటలు ఎలా పండుతాయి, వర్షాలు ఎలా కురుస్తాయి, దేశంలో యుద్ధాలు వంటివి జరిగే అవకాశాలు ఉన్నాయా వంటివి తెలుసుకోగలుగుతాం. అలాగే మన వ్యక్తిగత గోచార ఫలితాలు, గ్రహగతులు వంటి విషయాలను కూడా తెలుసుకోగలుగుతాం. ఇలా తెలుసుకోవడం వలన ఏవైనా గ్రహాలకు పరిహారం చేయించాల్సి వచ్చినా ముందుగా చేయించుకోవడం వల్ల గ్రహగతుల వలన కలిగే బాధల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఆకట్టుకునే కవి సమ్మేళనం ఇక మన తెలుగు రాష్ట్రాలలో ఉగాది పండుగ రోజు సాయంత్రం కవి సమ్మేళనం అద్భుతంగా జరుగుతుంది. ఈ రోజున కవులను, పండితులను ప్రభుత్వం వారు తగు రీతిలో సత్కరిస్తారు. ఇక అష్టావధానం, శతావధానం, సహస్రా వధానం వంటి



కార్యక్రమాలు కూడా కన్నుల పండుగగా, వీనులవిందుగా జరుగుతాయి. శ్రీనివాసుని సన్నిధిలో కొలువు తిరుమల శ్రీనివాసుని ఆలయంలో ఈరోజు ఉగాది కొలువును ప్రత్యేకంగా నిర్వహిస్తారు. పండుగలు, సంప్రదాయాలు మర్చిపోవద్దు పండుగలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు. అంతేకాదు పండుగ పది గండాలను పోగొడుతుందని పెద్దలు అంటారు. మనకు ఉన్నంతలో ప్రతి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ద్వారా మన పిల్లలకు ఏ పండుగ ఎలా జరుపుకోవాలో తెలపాలి. మన భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను భద్రంగా అందించాలి. ఈ ఉగాది అందరి ఇంట ఆనందాలు నింపాలని కోరుకుంటూ మరోసారి అందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.

# ప్రాథమిక పాఠశాల ముడుమాలలో అంగరంగ వైభవంగా ఉగాది పర్వదిన వేడుకలు

## షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని విద్యార్థులకు అందజేత

## ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్

**నారాయణపేట, మార్చి 29**

**(ప్రజా అక్షరం ప్రతినిధి )**

మక్తల్ నియోజకవర్గ పరిధిలోని కృష్ణ మండలంలోగల ముడుమాల ప్రాథమిక పాఠశాల యందు ఈనెల 30వ తేదీన జరుపుకునే శ్రీ విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా.. శనివారం విద్యార్థులకు ఉగాది వైభవం, పంచాంగం, పచ్చడి, సంస్కృతి సంప్రదాయాలను వివరించి షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని విద్యార్థులకు అందించడం జరిగింది. విద్యార్థులంతా ఉగాది శుభాకాంక్షలు తెలుసుకొని పచ్చడి సేవించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న ఏఐ పైలట్ ప్రాజెక్ట్, మధ్యాహ్నం భోజనం, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సామర్థ్యాలు, రాబోయే విద్యా సంవత్సరంలో చేపట్టే కార్యక్రమాలు, అడ్మిషన్లు తల్లిదండ్రుల భాగస్వామం, ఇప్పటి వరకు నిర్వహించిన పరీక్షలు ఫలితాలు మరియు ఈ విద్యాసంవత్సరం ముగింపు సందర్భంగా చేపట్టే విద్యా కార్యక్రమం తదితర అంశాలపై సంపూర్ణంగా చర్చించి సూచనలు సలహాలు స్వీకరించనైనది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ నిజగుణ శివయోగి సర్వీస్ పర్సన్స్ సోఫీ,శివమ్మ మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ,నర్సమ్మ,చాంద్ బీ,సురేఖ, గ్రామ ప్రజలు వాకిటి భీమశంకర్,యంకప్ప,రామప్ప,అశోక్,రమేష్, నర్సిములు, అంజమ్మ, శ్రీదేవి నాగమ్మ మైనుద్దిన్ నాగప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అడ్వాన్సుగా ఉగాది పర్వదిన రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# శ్రీ ఉమామహేశ్వరాలయంలో వైభవంగా అమావాస్య వేడుకలు

**అర్చకులు సిద్ధరామయ్య ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు**

**భక్తులకు అన్నదాన కార్యక్రమం**

**అన్నదాన కర్తలుగా సవితబాయి అంబదాస్ రావు ,గణేష్ రావు కుటుంబ సభ్యులు**

**అలరించిన భజన కార్యక్రమం**

నారాయణపేట , మార్చి 29

( ప్రజా అక్షరం ప్రతినిధి)

అమావాస్య పర్వదినం సందర్భంగా మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వరాలయం లో అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి. శనివారం అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు సిద్దరామయ్య స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామున 4 గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు .ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామి వారికి అభిషేకాలు చేయించి మొక్కలు చెల్లించుకున్నారు. అభిషేకం విశేష పూజలు అనంతరం స్వామివారికి విశేష అలంకరణ గావించారు .అలంకరణ అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. తదుపరి మహా మంగళహారతి అనంతరం సవితబాయి అంబదాస్ రావు ,గణేష్ రావు కుటుంబ సభ్యులు అన్నదాన కర్తలుగా వ్యవహరించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిన్న కృష్ణయ్య ,పోలేపల్లి అనంత కుమార్, బి. శ్రీనివాసులు,వాకిటి అంజయ్య , జానమొల్ల పాపిరెడ్డి, నవీన్ , పి .నాగరాజు, పెద్ద వెంకటయ్య ,సివి.ప్రవీణ్,వంశీ, తిప్పిరెడ్డి ,రవి , గుడిగండ్ల నర్సింహారెడ్డి, వడ్ల వెంకటయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే జీఎంఆర్ కు ఆహ్వాన పత్రికను అందజేత..

దేవరకద్ర, మార్చి 29 (ప్రజా అక్షరం న్యూస్)

దేవరకద్ర పట్టణ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ సద్గురు వీరప్పయ్య స్వామి దేవాలయంలో విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి అందజేశారు. ఈనెల 30 నుండి స్థానిక వీరప్పయ్య స్వామి దేవస్థానంలో ఈ పునః ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. కావున ఈ మహోత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు పట్టణ ప్రజలు, నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బీసునరసింహ రెడ్డి, పాలకమండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనారు.



# రికార్డ్ స్థాయిలో బొగ్గు రవాణా

:- జీడికె 1 సియస్పి ఉద్యోగులను అభినందించిన ఆర్జీ 1 జీఎం

గోదావరిఖని మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):-

జీడికె 1 సి యస్ పి నందు శుక్రవారం 6 రేకులు బొగ్గు రవాణా చేసి సుమారు 24,068 టన్నుల బొగ్గు రవాణా చేయటం జరిగింది. మార్చి నెల రవాణా లక్ష్యం 4,74,300 టన్నులకు గాను తేది: 28.03.2025 నాటికి 4,81,850 టన్నుల రవాణా చేసినందుకు ఆర్జీ 1 జిఎం డి. లలిత్ కుమార్ అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు మరియు ఇతర కార్మికులకు అభినందనలు తెలియజేసినారు. ఇదే స్ఫూర్తితో మునుముందు కుడా సమిష్టి కృషితో అంకిత భావంతో కలిసి కట్టుగా పని చేసి జీడికె-1 సి యస్ పి కి నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను సాదించాలని తెలిపారు.



# అభివృద్ధి మరియు ఆశయాలకే పట్టం కట్టిన మేడ్చల్ కోర్ట్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు.

మేడ్చల్, మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా

(మన ప్రజా అక్షరం ప్రతినిధి )

మేడ్చల్ పట్టణంలో గల మేడ్చల్ కోర్టు బార్ అసోసియేషన్ 2025-26 సంవత్సరానికి గాను ఎన్నికలు జరిగాయి, ఈ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్టు అధ్యక్షా మరియు ఉపాధ్యక్ష, జనరల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, లైబ్రేరియన్, స్త్రీ ప్రతినిధుల విభాగం, ఆటలు మరియు సంస్కృతిక విభాగం, కార్యనిర్వాహక సభ్యుల విభాగం కి ఈ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలు ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 వరకు బ్యాలట్ పక్రియ ద్వారా ఎన్నిక కొనసాగింది. ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారులుగా రామకృష్ణ, నారాయణ్ రెడ్డి, దీపక్ న్యాయవాదులు వ్యవహరించారు. సుమారు 200 మంది న్యాయవాదులు ఈ ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు, అనంతరం రాత్రి 8 గంటల ప్రాంతంలో కోర్ట్ ఆవరణలో గల కోర్ట్ బార్ అసోసియేషన్ హాల్ లో కౌంటింగ్ ప్రక్రియ కోనసాగింది. ఈ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సి.హనుమంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బొమ్మ వినోద్ కుమార్, జనరల్ సెక్రెటరీగా విజయ్ గోపాల్ జాయింట్, సెక్రెటరీగా ఎండి ఆఫ్సర్,మహిళా ప్రతినిధి విభాగంలో భార్గవి గారు, ఆటలు మరియు సంస్కృతిక విభాగంలో నరేందర్ రెడ్డి గారు, లైబ్రేరియన్ విభాగంలో జంగారెడ్డి గారు, కార్యవర్గ సభ్యులుగా బిఎస్ఎన్ హరిణి మరియు వైశాలి గారు ఘనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఫలితాలు వెలువడిన వెంటనే బార్ అసోసియేషన్ హాల్ నుండి కోర్టు ఆవరణలో డప్పు వాయిద్యాలతో, బాణాసంచా పెల్చుతు గెలిచిన అభ్యర్థులు ఊరెగింపుగా రావడం జరిగింది. అనంతరం గెలిచిన అభ్యర్థులకు తోటి న్యాయవాదులు, మహిళ న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది పూల మాల, శాలువలతో సన్మానం చేయడం జరిగింది. ఈ ఎన్నికలకు మెడ్చల్ పోలిసులు గట్టి భద్రత ఏర్పాటు చేయడం జరిగింది.




# లక్ష్మీ పల్లి లో వైభవంగా ముందస్తు ఉగాది వేడుకలు..

-సాంప్రదాయ దుస్తులతో హాజరైన విద్యార్థులు..

దేవరకద్ర, మార్చి 29 (ప్రజా అక్షరం న్యూస్)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది పాఠశాలలో ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం అలవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఆనందోత్సవాల మధ్య ఈ వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. తెలుగు సంవత్సరం విశ్వాస నామ ఉగాది వేడుకల సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన చదువుల తల్లి, సరస్వతి దేవి చిత్రపటానికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కల్పన,కేశ్రీనివాసులు జ్యోతి ప్రజ్వల చేసి, పూలమాలలు వేసిన తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకలలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయకర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి, తెలుగు సంవత్సరం నెలల గురించి అవగాహన కల్పించారు. ఉగాది అంటే షడ్రుచుల సమ్మేళనమని, కష్టసుఖాలను సమాన రీతిలో చూడాలని వార న్నారు.కష్టం వచ్చినప్పుడు కుంగిపోవద్దని, సుఖం వచ్చినప్పుడు పొంగిపోవద్దన్నారు. జీవితమంటే తీపి చేదుల కలయిక అన్నారు. అన్నిటిని తట్టుకొని జీవిత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు వారు సూచించారు. అనంతరం ఉగాది పచ్చడి చేసి అందరూ కలిసి సేవించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధాధ్యాయులు కేకే. శ్రీనివాస్, ఎస్.కల్పన, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వాకిటి అరుణ, ఉపాధ్యాయులు కోట కదరా మురళీధర్, ఆస్ర ఖాద్రి, శంకర్, కమల్ రాజ్, మదన్మోహన్, సుజాత, అశ్విని చంద్రశేఖర్, నాగేశ్వర్రెడ్డి, విద్యా వాలంటీర్ వెంకట్రావు, మహిళా మండలి సభ్యురాలు భాగ్యలక్ష్మి లతోపాటు ఆయా తరగతుల విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# మైనార్టీ నిరుద్యోగులకు బ్యాంకు లింకు లేకుండా రూ. మూడు లక్షలు ఇవ్వాలి

**రాజీవ్ యువ వికాస్ పథకం అప్లై గడువును మరో 20 రోజులు పెంచాలి**

**మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి సయ్యద్ ఫసి హుస్సేన్**

నారాయణపేట, మార్చి 29

(ప్రజా అక్షరం ప్రతినిధి )

రాజీవ్ యువ వికాస్ పథకం నిరుపేదలకు ఎంతో ఆదరణ ఇస్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మైనార్టీలకు లక్ష రూపాయల నగదు ఇచ్చినప్పటికీ అది కేవలం అరకొర మందికి మాత్రమే లభించే కోరడం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిరుద్యోగులకు అందించే లక్ష రూపాయలను మూడు లక్షలకు పెంచుతూ బ్యాంకు లింకేజీ లేకుండా చెక్కు ద్వారా అందించే విధంగా చూడాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉభేదుల కోత్వాలకు రాష్ట్ర మైనారిటీ కార్య నిర్వహణ కార్యదర్శి సయ్యద్ ఫషీ వినతిపత్రం అందించడం జరిగింది. ఎంతో పక్కా ప్రణాళికతో యువకుల జీవితాల్లో వెలుగులు నింపేందుకై యువరాజు శక్తి పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం అభినందనీయం అన్నారు. ఇట్టి పథకం నిరుద్యోగులు లబ్ధి పొందే విధంగా ఏప్రిల్ 5వ తేదీన దరఖాస్తులకు చివరి తేదీ కావడంతోటి ఇంకా కొంతమంది నిరుద్యోగులు ఇన్కమ్ క్యాస్ట్ తదితర సర్టిఫికెట్లు ఉగాది రంజాన్ పర్వదిన సందర్భంగా సెలవులు రావడంతోటి తీసుకోలేకపోయారని ఇట్టి దరఖాస్తు చివరి తేదీని మరో 20 రోజులు పెంచవలసిందిగా ఆయన ఒబెదుల్ కోత్వాలకు వినతి పత్రం అందించినట్లు సయ్యద్ ఫసి హుస్సేన్ తెలిపారు.



# దేవాలయానికి విరాళం..

దేవరకద్ర, మార్చి 29 (ప్రజా అక్షరం న్యూస్)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర లోని శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయానికి శనివారం ఓ దాత విరాళాన్ని అందజేశారు. శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం నందు శివాలయం మరియు వీరప్పయ్య స్వామి గర్భగుడి శిఖరముల.. పునర్నిర్మాణం కోసం గత కొన్ని రోజులుగా దాతలు ఈ విరాళాలను అందజేస్తున్నారు. అందులో భాగంగానే దేవాలయానికి కీర్తిశేషులు గుంటి నరసమ్మ, కీర్తిశేషులు గుంటి కొండన్న జ్ఞాపకార్థం తమ వంతు విరాళంగా వారి కుమారుడు జి.సత్యం, జయలక్ష్మి కుటుంబ సభ్యులు రూ.1,29,699ల విరాళాన్ని పూజారి నాగరాజు స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయానికి విరాళాన్ని అందజేసిన సత్యం కుటుంబ సభ్యులపై పూజారులు అక్షింతలు చల్లి ఆశీర్వచనం పలికారు. స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# దామరగిద్ద మండల కేంద్రంలో ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నారాయణపేట, మార్చి 29

(ప్రజా అక్షరం ప్రతినిధి)

నారాయణ పేట జిల్లా దామరగిద్ధ మండల కేంద్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి కార్యకర్తలకు ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29 నా స్థాపించిన తొమ్మిది నెలలకి పార్టీ అధికారంలోకి వచ్చి పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి ప్రజలకు రెండవసారి స్వాతంత్రం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ అంటూ నాయకులకు కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన ఏకైక నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించింది ఎన్టీఆర్ అయితే దానిని ముందుకు తీసుకుని నడిపించిన వ్యక్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 2 కిలోబీయ్యం ప్రజలకు అందీంచడం జరిగిందన్నారు.

తాలుకాలు రద్దుచేసి మండలీక వ్యవస్థ తెచ్చి ప్రజలవద్దకు పాలన తెచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ తెలంగాణ లో ఒక తిరుగులేని శక్తిగా మారబోతోంది తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలని చేసీన వారు ఎడ కనవడకుండపోయరు అన్నారు.

అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి లో సమనహక్కుకల్పించి పురుషులతో సమానంగా హక్కు కల్పించారు బడుగు బలహీన వర్గాల ను చట్టసభల్లో నిలిపిన పార్టీ బడుగు బలహీన వర్గాలు తెలంగాణా లో తెలుగు దేశం పార్టీ ఆశీర్వదించాలని కోరుతున్నాను.

ఈ కార్యక్రమంలో రాములు యాదవ్ పార్లమెంట్ నియోజకవర్గ హథక్ కమిటీ మెంబర్ మొగులప్ప తిమ్మరేడ్డి విరన్నగౌడ్ . నందు. వేంకటప్ప. నారాయణ రాజు కన్నప్ప. బుగ్గప్ప అంజప్ప నర్సప్ప బసప్ప తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు

### ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

నారాయణపేట, మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి)



ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ నారాయణపేట జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విశ్వా వాసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉగాది పండుగను ప్రజలంతా ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకోవాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎస్పీ తెలిపారు. తీపి, చేదు, కష్ట, సుఖాలు తెలిసిందే జీవితం అని, ఆ జీవితంలో ఆనందోత్సాహాలు పూయించెందుకు ఉగాది వచ్చిందన్నారు. కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో సంతోషంగా ఉగాది పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచ మానవాళికి అన్నం పెట్టే రైతన్నలకు పాడిపంటలతో సిరిసంపదలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎస్పీ గారు కోరారు. ప్రజలంతా సంతోషంగా తమ పండుగలను జరుపుకోవాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకువలిగొండ మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### జోగు అంజన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు

రామన్నపేట మార్చి 29 (నోముల శంకర్) ప్రజా అక్షరం ప్రతినిధి




ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు వలిగొండ మండల ప్రజలకు అధికారులకు వివిధ పార్టీల నాయకులకు తెలంగాణ ఉద్యమకారులకు పత్రికా మిత్రులకు ఉగాది శుభాకాంక్షలు ఈ నూతన తెలుగు సంవత్సరం నుంచి మీరు మీ కుటుంబాలు ఆర్థికంగా ఆరోగ్యంగా ఆనందంగా ముందుకు సాగాలని కోరుకుంటూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాబోయే రోజుల్లో ఉద్యమకారుల ఫోరం తరపున వారి హక్కుల సాధన కోసం ఎలాంటి పిలుపునిచ్చిన ముందుండి పోరాటం చేస్తానని తెలుపుతూ రాబోయే రోజుల్లో ఉద్యమకారుల ఫోరం నుంచి డాక్టర్ చీమ శ్రీనివాస్ కి ఎమ్మెల్సీ పదవి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని అలాగే నిజమైన ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చి ఉద్యమకారులకు ప్రతినెల 25 వేల రూపాయల పింఛన్ 250 చదరపు గజాల స్థలము రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరుతూ మీ జోగు అంజన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు

## విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రతిభ స్కూల్ విద్యార్థులు

నారాయణపేట, మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి )

ప్రతి సంవత్సరం చైత్ర మాసం శుక్ల పక్షం పాడ్యమి తిథి నాడు తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఇందులో భాగంగా శనివారం మక్తల్ నియోజకవర్గం నర్వ మండల కేంద్రంలోని ప్రతిభ హై స్కూల్ లో విద్యార్థులు క్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ షడ్రుచుల పచ్చడితో శ్రీ విశ్వావసు నామ సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. విశ్వాసానికి ప్రతీకైనా ఈ శ్రీ విశ్వావసు సంవత్సరంలో అంతా మంచి ఫలితం ఇవ్వాలని కోరుకుంటూ.....నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ప్రతిభ హై స్కూల్ విద్యార్థులు.







## ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు..

దేవరకద్ర మార్చి 29 (ప్రజా అక్షరం న్యూస్)



దేవరకద్ర, కౌకుంట్ల మండలాల ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు దేవరకద్ర మండలం గుడిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌని అమరేశ్వర్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడ గౌని అమరేశ్వర్ రెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు కూడా ఆయన పండుగ శు భాకాంక్షలు తెలిపారు. సుఖ సంతోషాలతో, అందరూ కలిసిమెలిసి, ఐకమత్యంగా పండుగలు జరుపుకోవాలని గౌని అమరేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు.

## నేటి నుండి వీరప్పయ్య స్వామి దేవస్థానంలో

# ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభం..

### -పట్టణ ప్రజల సహకారంతో జరగనున్న ఉత్సవాలు..

దేవరకద్ర, మార్చి 29 (ప్రజా అక్షరం న్యూస్)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్ర ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో ఆదివారం నుండి ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పట్టణ ప్రజల సహకారంతో ఈ ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా నూతన శిఖర కళశాలు, నాగదేవత, నవగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాలను సాంప్రదాయ రీతిలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఏప్రిల్ 1 వరకు ఈ పూజ మహోత్సవాలు జరగనున్నాయి. వీర శైవ గురుకుల సంస్థాపకులు శ్రీశ్రీశ్రీ 108 చంద్రశేఖర శివచార్య మహాస్వామి శిష్యబంధ్రం ఆధ్వరంలో ఈ పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. - పూజా మహోత్సవ వివరాలు.. శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో ఈ మహోత్సవాల మొదటి రోజు కళశాల శోభాయాత్రతో మహోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే అదే రోజు యాగశాల ప్రవేశం, గోపూజ, గణపతి పూజ, గౌరీ పూజ, శాంతి మంత్ర పారాయణం, స్వస్తిహావచనం, ప్రధాన కలశపూజ, అష్టదిక్పాలన, వాస్తు కలశస్థాపన, అగ్ని ప్రతిష్ట, విగ్రహ సంస్కారం, జలాధివాసం, మహా మంగళహారతి కార్యక్రమాలతో పాటు అదే రోజు సాయంత్రం సంధ్యాకాల పూజలు, విగ్రహ సంస్కారం, ధాన్యాధివాసం, జపాలు,శయ్యాధివాసం, రాజోపాచార పూజ, కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అలాగే ఈనెల 31న అవాహిత మంటపదేవత విశేష పూజ, మృత్యుంజయ హోమం, పీఠసంస్కారం, శ్రీశ్రీశ్రీ 108 రేణు సిద్ధ చరంతేశ్వర శివాచార్య మహాస్వామి వారి కరకముల చేత యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, బలిహారం, జయాది హోమం, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వితరణ, వేద ఆశీర్వచనం పూజ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఏప్రిల్ 1న రుద్ర పారాయణం, గిరిజా కళ్యాణం మహోత్సవం, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ పూజా కార్యక్రమాలను కూడా నిర్వహించ నున్నారు. ఈ పూజా మహోత్సవాలు జరుగు 3 రోజులు భక్తులకు దేవస్థానం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.



కావున భక్తులు ఈ పూజా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం కార్యక్రమం మహోత్సవ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, పట్టణ ప్రజలు, అర్చకులు కోరారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తుర్కపల్లి మార్చ్ 30 ప్రజా అక్షరం న్యూస్

జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి వెళ్లాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జ్ బొజ్జ సంధ్య రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటి అమలుపరుస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతున్నారని అన్నారు. తుర్కపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరూ అధైర్య పడకుండా ముందుకు సాగాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి చేస్తున్నారని, మన గ్రామాల్లో కూడా ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా అధికారులతో, మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కరింప చేస్తానని అన్నారు. ఉగాది తర్వాత బీర్ల ఫౌండేషన్ సేవలు ప్రారంభిస్తామని అన్నారు. గ్రామాల్లో పనిచేసే కార్యకర్తలని జడ్పిటిసిలుగా, సర్పంచులుగా ,ఎంపీటీసీలుగా గెలిపించే బాధ్యతను తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ఢిల్లీలో చేస్తున్నారు, మనం గల్లీలో చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చ అయినాల చైతన్య మహేందర్రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్



చాడ భాస్కర్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు ఎలగల రాజయ్య, ధనావత్ భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిసెట్టి నర్సింలు, ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, ఓ బి సి మండల అధ్యక్షుడు రామగౌని వెంకటేష్ గౌడ్,, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ,నాయకులు పలుగుల శ్రీనివాస్, నిఖిల్ గౌడ్, సోన్నాయిల రఘు, పాంగల బాలకృష్ణ పని గట్ల సుదర్శన్, రాజారాం నాయక్ , సోమోల వెంకటేశం, బోరేడ్డి మహిపాల్ రెడ్డి, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి షి టీమ్ పోలీసులు







నారాయణపేట, మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి)

మహిళలు, విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు తెలిపారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టి సేఫ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని షీ టీం పోలీసులు బాలరాజు తెలిపారు. శనివారం మాగనూరు మండలం, వడ్వట్ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు స్కూలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు, మహిళలు టీ సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రయాణం చేసే సమయంలో తప్పక ఉపయోగించుకోవాలని తెలిపారు. మహిళలు, బాలికలు ఎక్కువగా తెలిసిన వారితోనే వేధింపులకు గురవుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ధైర్యంగా ఉండి షి టీమ్ పోలీసులకు సెల్ %చీశీ% 8712670398 కి లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని పోలీసులు సూచించారు. అలాగే విద్యార్థులు సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల సమయం వృథా తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని సెల్ఫోన్లో తమ ఫోటోలను అప్లోడ్ చేస్తే వాటిని అదునుగా చూసుకుని సైబర్ నేరగాళ్లు డిపి లను అశ్లీలంగా తయారు చేసి మోసం చేస్తారని కావున అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సాధించాలని కోరారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారని అలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు షీ టీం పోలీసులు బాలరాజు, జ్యోతి, రాధిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

### పాల్గొన్న ఆర్డిఓ పాల్గొన్న ఆర్డిఓ రామ్ చందర్ నాయక్

నారాయణపేట, మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి)

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని ఎమ్మెల్యే డాక్టర్ శ్రీహరి రైతులను కోరారు. నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయంలో శనివారం ఆర్డిఓ రాంచందర్ నాయక్ తో కలిసి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లా డుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దత్తు ధర పొందాలని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని, దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయ న తెలిపారు. రైతులు తీసుకువచ్చిన ఏ గ్రేడ్ వరి ధాన్యం కనీస మద్దతు ధర క్వింటాలకు రూ. 2320 చెల్లించగా, బి గ్రేడ్ వరి ధాన్యానికి సాధారణ మద్దతు ధర క్వింటాలకు రూ. 2300 ప్రభుత్వం ద్వారా చెల్లించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వరి ధాన్యాన్ని విక్రయించే రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు పాస్బుక్ జిరాక్సను ఇవ్వవలసి ఉంటుందని ఆయన తెలిపారు.రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బం దులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యే క దృష్టి సారించాలన్నారు. రైతులకు గన్ని సంచుల కొ రత, ఇతరత్రా సమస్యలు ఉంటే నేరుగా తనకు ఫోన్ చేయాలని ఆయన కోరారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతుల ప్రయోనం కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి గణేష్ కుమార్ కోళ్ల వెంకటేష్ లక్ష్మణ్ కావలి తాయప్ప కావలి ఆంజనేయులు సలాంబిన్ ఉమర్ ఫయాజ్ వాకిటి శ్యామ్ వాకిటి హనుమంతు నాగరాజ్ శివకుమార్ నిలగౌడ్ కార్య కర్తలు అధికారులు,రైతులు తదితరులు







# నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి :సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ.

## - సమన్వయంతో విధులు నిర్వహించాలి.

దౌల్తాబాద్ మార్చి 29(ప్రజా అక్షరం )

దౌల్తాబాద్, రాయపోల్ పోలీసు స్టేషన్లను సిద్ధిపేట పోలీస్ కమీషనర్ అనురాధ శనివారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో రికార్డులు, రిసెప్షన్ , టెక్నికల్‌రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది విధినిర్వానతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని, వాకింగ్, రన్నింగ్, యోగ, చేయాలన్నారు. ఆన్లైన్ గేమ్స్,బెట్టింగ్లపై ప్రత్యేక నిఘా పెట్టాలని అన్నారు. ఇసుక, జూదం, పిడిఎస్ బియ్యం,అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని తెలిపారు. సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎళ్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించి సేవలు అందించాలని చెప్పారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపి పురుషోత్తంరెడ్డి , తొగుట సీఐ లతీఫ్,దౌల్తాబాద్ ఎస్సై శ్రీరాం ప్రేమ్ దీప్,రాయపోల్ ఎస్సై రఘుపతి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




# రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

## పాల్గొన్న ఆర్డిఓ పాల్గొన్న ఆర్డిఓ రామ్ చందర్ నాయక్

నారాయణపేట, మార్చి 29

(ప్రజా అక్షరం ప్రతినిధి)

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని ఎమ్మెల్యే డాక్టర్ శ్రీహరి రైతులను కోరారు. నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయంలో శనివారం ఆర్డిఓ రాంచందర్ నాయక్ తో కలిసి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లా డుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దత్తు ధర పొందాలని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని, దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయ న తెలిపారు. రైతులు తీసుకువచ్చిన ఏ గ్రేడ్ వరి ధాన్యం కనీస మద్దతు ధర క్వింటాలకు రూ.2320 చెల్లించగా, బి గ్రేడ్ వరి ధాన్యానికి సాధారణ మద్దతు ధర క్వింటాలకు రూ.2300 ప్రభుత్వం ద్వారా చెల్లించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వరి ధాన్యాన్ని విక్రయించే రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు పాస్బుక్ జిరాక్స్‌ను ఇవ్వవలసి ఉంటుందని ఆయన తెలిపారు.రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బం దులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యే క దృష్టి సారించాలన్నారు. రైతులకు గన్ని సంచుల కొ రత, ఇతరత్రా సమస్యలు ఉంటే నేరుగా తనకు ఫోన్ చేయాలని ఆయన కోరారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతుల ప్రయోనం కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి గణేష్ కుమార్ కోళ్ల వెంకటేష్ లక్ష్మణ్ కావలి తాయప్ప కావలి ఆంజనేయులు సలాంబిన్ ఉమర్ ఫయాజ్ వాకిటి శ్యామ్ వాకిటి హనుమంతు నాగరాజ్ శివకుమార్ నిలగౌడ్ కార్య కర్తలు అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు..



# పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు

## నారాయణ పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి

నారాయణపేట, మార్చి 29

(ప్రజా అక్షరం ప్రతినిధి )

పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు అని, కుల మతాలకు అతీతంగా వాటిని జరుపుకోవాలని నారాయణ పేట డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే పర్నికా రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మెట్రో ఫంక్షన్ హాల్ లో పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన దావత్ - ఈ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి, వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ఖురాన్ అవతరించడం ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులందరికీ ఆమె శుభాకాంక్షలు. ఇఫ్తార్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఖర్జూర, పండ్లు తినిపించారు. అనంతరం పట్టణానికి చెందిన ముస్లిం సోదరులతో ఎమ్మెల్యే పర్నికా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్ చార్జ్ కుంభం శివ కుమార్ రెడ్డి లు కలసి ఇఫ్తార్ విందులో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శివారెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎం.ఏ. రషిద్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి. అబ్దుల్ ఖలీల్, తహాసిల్దార్ అమరేంద్ర రాజు, సీ ఐ శివ శంకర్, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సలీం, తఖీ బాబా దర్గా పీఠాధిపతి గయాసోద్దీన్ ఖాద్రి, ముస్లిం మత పెద్దలు అమీరోద్దీన్, మోసిన్ బాబా, సర్ఫ రాజ్ అన్సారి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు కొల్లంపల్లి గౌస్, రహమాన్ చాంద్, మహమూద్ ఖురేషి, యూసుఫ్ తాజ్, జలీల్ బేగ్, మాజీద్ పాషా, పార్టీ పట్టణ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# బి.ఎన్.ఆర్.కె.ఎస్ మండల హాడక్ కమిటీ ఎన్నిక

## పాల్గొన్న బి ఎన్ ఆర్ కె ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కమల్ల ఐలయ్య.

బచ్చన్నపేట మార్చి 29

ప్రజా అక్షరం ప్రతినిధి

బచ్చన్నపేట మండల కేంద్రంలోని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం బచ్చన్నపేట మండల ఆడ కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా టౌన్ అధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య వహించగా ముఖ్య అతిథులుగా బి ఎన్ ఆర్ కే ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కమల్ల ఐలయ్య పాల్గొనీ మండల కో కన్వీనర్ గా కొల్లూరి రవిని ప్రకటించి మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక సంస్థ బిఎన్ఆర్ కేఎస్యనని అన్నారు వెల్ఫేర్ బోర్డు చైర్మన్ భవన కార్మికున్నే నియమించాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికునికి 5,000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని,గత బి ఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం అయినా కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి తాటికొండమధు, జనగామ జిల్లా అధ్యక్షులు వాతల యాదగిరి,ఎద్దు నాగయ్య,ఇరుగు మహేందర్, రాగిర్ సత్తయ్య, అల్వాల ఉప్పలయ్య,కర్రె నర్సయ్య, రాగిరి శీను, చెక్క పాండు, కుక్కుడాల పుల్లయ్య, మధు రెడ్డి, అల్వాల గాలయ్య, టేకులపల్లి సంపత్, రాగి శెట్టి కిషన్, అల్వాల ఉప్పలయ్య, గంధ మల్ల నరేష్, ఆల్వాల నాగరాజు, కుక్కడాల పాండురంగం, కర్రె రవికుమార్, గుడ్ల మనోహర్, గంధ మల్ల కిష్టయ్య, గంధ మల్ల జంపయ్య, కొన్నే జయరాజ్, గర్నపల్లి కేశయ్య, పాండరి, వనేష్, రాములు, రాగిచెట్టి అబ్బా సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల, మార్చి 29

:ప్రజా అక్షరం ప్రతినిధి):

ఆత్మీయత అనురాగాల కలయిక అయిన రంజాన్ మత సామ్రస్యానికి ప్రతీక అని నకరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం చిట్యాల పట్టణ కేంద్రంలోని మసీదులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అన్ని మతాల సారాంశం ఒకటేనని మనుషులంతా సోదర భావంతో కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎస్.కె ముబీన్, ఎస్.కె ఇబ్రహీం, మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు పోకల దేవదాస్, కాటన్ వెంకటేశం, జడల చిన్న మల్లయ్య, తాసిల్దార్ కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు..



# అద్దంకి కి మంత్రి పదవి కేటాయించాలి

## జాతీయ మాలల ఐక్యవేదిక విద్యార్థి విభాగం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అఖిల్ మాల...

బచ్చన్నపేట మార్చి 29 ప్రజా అక్షరం ప్రతినిధి



ఎమ్మెల్యే కోటాలో నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన అద్దంకి దయాకర్ కు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని జాతీయమాలల ఐక్యవేదిక విద్యార్థి విభాగం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అఖిల్ మాల అన్నారు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మాల జాతి బిడ్డ అద్దంకి దయాకర్ కు మంత్రి పదవిని కేటాయించి కాంగ్రెస్ పార్టీ సామాన్యులకు సైతం అండగా ఉంటుందని భరోసా కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి కృషిచేసిన వ్యక్తి అద్దంకి దయాకర్ అని ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గుర్తించి మంత్రి పదవిని కేటాయిస్తే ఒక విధంగా మాల జాతికి న్యాయం చేసిన వారు అవుతారని అన్నారు...

# ఆర్య వైశ్య సంఘము ఆధ్వర్యంలో 30 వ అమావాస్య అన్నదాన ప్రసాద కార్యక్రమం బోయిన్పల్లిలో

ఓల్డ్ బోయినపల్లి,సికింద్రాబాద్ (మన ప్రజా అక్షరం ప్రతినిధి)

ఆర్యవైశ్య సంఘం బోయిన్పల్లి వారి ఆధ్వర్యంలో 30 వ అమావాస్య అన్నదాన ప్రసాద కార్యక్రమం హస్మత్ పెట్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగింది ఈ ప్రసాద కార్యక్రమానికి ఆర్య వైశ్య దాతలు ముందుకు వచ్చి సంఘానికి నిధులు ఇవ్వడం జరిగింది. ఆర్యవైశ్య సంఘం తరపున ఆర్య వైశ్య సంఘము అధ్యక్షుడు ప్రాజెక్ట్ చైర్మన్ సఖిలభాలేశం పేరు పేరున ధన్యవాదములు తెలిపారు,ఇంకా ఈ కార్యక్రమంలో మహంకాళి వీరేశం కైలాస్ రామచంద్రం, కైలాస్ వీరేశం గంద వెంకటరమణ,ఎలగంటి మురలీకృష్ణ,కొత్త శ్రీనివాస్,కొత్త శివకుమార్,తౌట రాజేశ్వర్, బి చంద్రశేఖర్,జీవీ రమణ,ప్రకాష్, బి వీరేష్ గారు తదితరులు పాల్గొనడం జరిగింది.అన్నదాన కార్యక్రమానికి చుట్టు ప్రక్కల ప్రజలు, కార్మికులు, వాహనాదారులు పాల్గొనడం జరిగింది.






# కోనయిపల్లి ప్రాథమిక పాఠశాలలో వైభవంగా ముందస్తు ఉగాది వేడుకలు.

## - సాంప్రదాయ దుస్తులతో హాజరైన విద్యార్థులు.

దౌల్తాబాద్ మార్చి 29 (ప్రజా అక్షరం )

దౌల్తాబాద్ మండల పరిధిలో కోనయిపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది పాఠశాలలో ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం అలవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఆనందోత్సవాల మధ్య ఈ వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. తెలుగు సంవత్సరం విశ్వావస నామ ఉగాది వేడుకల సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన చదువుల తల్లి, సరస్వతి దేవి చిత్రపటానికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు మహారాజ్, ఉపాధ్యాయురాలు సుకన్య కల్పన, జ్యోతి ప్రజ్వల చేసి, పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకలలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి, తెలుగు సంవత్సరం నెలల గురించి అవగాహన కల్పించారు. ఉగాది అంటే షడ్రుచుల సమ్మేళనమని, కష్టసుఖాలను సమాన రీతిలో చూడాలని వార న్నారు.కష్టం వచ్చినప్పుడు కుంగిపోవద్దని, సుఖం వచ్చినప్పుడు పొంగిపోవద్దన్నారు. జీవితమంటే తీపి చేదుల కలయిక అన్నారు. అన్నిటిని తట్టుకొని జీవిత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు వారు సూచించారు. అనంతరం ఉగాది పచ్చడి చేసి అందరూ కలిసి సేవించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# సెలవు దినాలలో నగదు చెల్లింపు కౌంటర్లు పనిచేస్తాయి

:- గోదావరిఖని మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):-

ఆస్తిపన్ను బకాయలపై ప్రభుత్వం ప్రకటించిన 90 శాతం పెనాల్టీ మినహాయింపు అవకాశం ఎక్కువ మంది ఉపయోగించుకోవడానికి వీలుగా సెలవు దినాలైన ఆది, సోమవారాల్లో నగర పాలక సంస్థ కార్యాలయంలో రుసుములు స్వీకరించే కౌంటర్లు యధాతథంగా పని చేస్తాయని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పన్ను వసూలు సిబ్బంది కూడా యధావిధిగా ఈ రెండు రోజులు సేవలందిస్తారని తెలిపారు. తొంబది శాతం పెనాల్టీ మాఫీ గడువు మార్చి 31 తో ముగిసిపోనున్నందున బకాయదారులు త్వరపడి మిగిలిన రెండు రోజుల్లోపుగా ఆన్ లైన్ లో లేదా ఇంటి ముందుకు వచ్చే వార్డు అధికారి వద్ద లేదా నగర పాలక సంస్థ కార్యాలయంలో చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రైతు సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం..

## -దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి..

దేవరకద్ర, మార్చి 29 (ప్రజా అక్షరం న్యూస్)

రైతు సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని మునిరంగ స్వామి దేవాలయం వద్ద మండలం రైతులకు శనివారం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి స్పింకులర్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అలాగే రైతులకు పుష్కలంగా సాగునీటిని అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. అనంతరం టీయూడబ్ల్యూజే (ఐజేయు) మండల అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటయ్యకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మెడికల్ కార్డుల దరఖాస్తుకు గడువు పెంపు


గోదావరిఖని మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):-

సింగరేణి సంస్థలో వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులు వైద్య సేవలు పొందేందుకు ఏర్పాటు చేసినటువంటి (సీపిఆర్ఎంఎస్) కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం క్రింద సభ్యత్వం కొరకు దరఖాస్తు అందజేయడానికి గడువు తేదీ ఏప్రిల్ 15 వరకు పొడగించినట్లు రామగుండం-1 ఏరియా పర్సనల్ విభాగాధిపతి డి.కిరణ్ బాబు తెలిపారు. దీనికోసం సంబంధిత గని లేదా విభాగంలో సంప్రదించి దరఖాస్తు అందజేయాల్సిందిగా కోరారు. ఈ స్కీం క్రింద సభ్యత్వం కొరకు 60,000 రూపాయలు చెల్లించవలెనని తెలిపారు.ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# అక్రమ ఇసుక రవాణాపై కేసు నమోదు.. ట్రాక్టర్ సీజ్ నర్వ పిఎస్ ఎస్ఐ కురుమయ్య

నారాయణపేట, మార్చి 29

(ప్రజా అక్షరం ప్రతినిధి )



2025 మార్చి 29న తెల్లవారుజామున అందాజు నాలుగున్నర గంటల సమయంలో నర్వ పోలీస్ సిబ్బంది పెద్దకడమూరు గ్రామ శివారులో గస్తీ నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు చిట్యాల గ్రామం నుంచి పెద్దకడూమూరు గ్రామం వైపు అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లో తరలిస్తున్న చిట్యాల గ్రామానికి చెందిన పుల్లరి మారుతి పై కేసు నమోదుచేసి, అట్టి ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందని ఎస్ఐ కురుమయ్య తెలిపారు. ఇట్టి కేసు పై తదుపరి దర్యాప్తు చేయడం జరుగుతుందని చెప్పారు. అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కఠినంగా శిక్షలు ఉంటాయని ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేసే వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై కురుమయ్య తెలిపారు .

# ఉగాది పండుగకు సన్నాహాలు..

## -కళకళలాడుతున్న మార్కెట్లు...

## -జోరుగా పచ్చళ్ల తయారీ సామాగ్రి కొనుగోళ్ళు..

దేవరకద్ర, మార్చి 29 (ప్రజా అక్షరం న్యూస్)



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో ఆదివారం జరుగు ఉగాది పర్వదిన పండుగను పురస్కరించుకొని ప్రజలు ముమ్మరంగా సన్నహాలు చేసుకుంటున్నారు. ప్రతి ఏడాది ఉగాది పండుగను దేవరకద్ర నియోజకవర్గం ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆనందోత్సహాల మధ్య ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా సంప్రదాయ రీతులో ఉగాది పండుగ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకుం టున్నారు. పండుగ సందర్భంగా మార్కెట్లు ప్రజలతో కిటకిటలాడుతున్నాయి. పండుగ సందర్భంగా పచ్చడి తయారీకి కావలసిన వేప పూత, మామిడి కాయలు తదితర సామాగ్రిని ఆయా పట్టణాల్లోని కూడళ్ళ వద్ద విక్రయిస్తున్నారు. వాటిని కూడా కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు.అలాగే మామిడి ఆకులను కూడా కూడా విక్రయిస్తున్నారు. అలాగే నూతన వస్త్రాలను కూడా కొనుగోలు చేస్తున్నారు. దీంతో మార్కెట్లు ప్రజలతో కిక్కిరిసిపోతున్నాయి.

# కుల దురహంకారంతో సాయి కుమార్ ను హత్య చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలి కేవీపీస్ డిమాండ్

వలిగొండ మార్చి 29 ప్రజా అక్షరం ప్రతినిధి



కుల దురాహంకారంతో గొడ్డలి తో నరికి అతి కిరతకంగా చంపిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ లింగం డిమాండ్ చేశారు.శనివారం ఒక పత్రిక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన కూరెళ్ల సాయికుమార్ అదే గ్రామానికి చెందిన యువతి తో రెండు సంవత్సరాల నుండి వీళ్ళిద్దరూ ప్రేమించుకున్నారు, వీరిద్దరి కులాలు వేరు కావడం తో వారి ప్రేమకు యువతి తండ్రి ముత్యం సాధయ్య తన కూతురు తో మాట్లాడుతున్నాడు అని సాయికుమార్ పుట్టిన రోజు చేసుకుంటున్న సందర్భంలో గురువారం రాత్రి పది గంటల సమయం లో గొడ్డలి తో వేటాడి నరికి చంపాడు, సాయికుమార్ స్నేహితుడు అఖిల్ సాధయ్య ను అడ్డుకున్న వినిపించుకోకుండా రెండు వందల మీటర్ల దూరం వెంబడించి నరికి చంపాడు ముత్యం సాధయ్య ను అతనికి సహకరించిన వాడిని కఠినంగా శిక్షించాలి అని జిల్లా కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం పక్షాన డిమాండ్ చేయడం జరిగింది, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని యాదాద్రిభువనగిరి జిల్లా కెవిపిఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# చివరి దశలో రంజాన్ మాసం..

## -ముగిసిన ఘనమైన రాత్రులు..

## -నెల రోజులపాటు ఆధ్యాత్మికతలో ఓలలాడిన ముస్లిం సోదరులు..

దేవరకద్ర, మార్చి 29

(ప్రజా అక్షరం న్యూస్)

ముస్లిం సోదరుల పవిత్ర మాసం రంజాన్ చివరి దశకు చేరుకుంది. ఈనెల 2న ముస్లిం సోదరుల పవిత్ర మాసం రంజాన్ ప్రారంభమైంది. ఆ రోజు నుంచి ఇప్పటివరకు ప్రతిరోజు కఠోర నియమాలతో కూడిన ఉపవాస దీక్షలను ముస్లిం సోదరులు కొనసాగిస్తున్నారు. ప్రతి ఏడాది ముస్లిం సోదరులు రెండు పడగలను ఘనంగా జరుపుకుంటారు. అందులో ఒకటి బక్రీద్ కాగా, రెండవది రంజాన్ పండుగ. రంజాన్ పండగ పురస్కరించుకుని నెల రోజులపాటు ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ఉంటారు. ఉపవాస దీక్షలున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఇస్తే చాలా పుణ్యం లభిస్తుంది అన్న ఉద్దేశంతో కుల మతాలకతీతంగా చాలామంది ఉపవాస దీక్షలు ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఇచ్చారు. -శుక్రవారం వారానికి ప్రాధాన్యత.. రంజాన్ మాసంలో వచ్చే ప్రతి శుక్రవారానికి ముస్లిం సోదరులు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ఆరోజు మధ్యాహ్నం వేళ మజీదులకు వెళ్లి ఖచ్చితంగా నమాజ్ చదివి తమ యోగక్షేమాల కోసం ఆ దేవుని వేడుకుంటారు. -కొనసాగుతున్న ఘనమైన రాత్రులు.. రంజాన్ మాసంలోని చివరి ఐదు రాత్రులను ఘనమైన రాత్రులు అని అంటారు. ఈ రాత్రులలో ప్రతిరోజు ముస్లిం సోదరులు మజీదులలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారు. తమ యోగాక్షమాల కోసం ఆ దేవుడిని వేడుకుంటారు. పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా ఈ సందర్భంగా నిర్వహిస్తారు. ఆర్థిక స్థోమత గల ముస్లిం సోదరులు నిర్దేశించిన నియమాల ప్రకారం దానధర్మాలు చేస్తున్నారు. -భక్తి పారవశ్యంతో తరావీ నమాజులు.. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ప్రతిరోజు రాత్రివేళ ప్రత్యేక రంజాన్ 20 రకాతుల తరావి నమాజులు చదువుతారు. ముస్లిం సోదరుల పవిత్ర గ్రంథం అయిన దివ్య ఖురాన్ ని ఈ నెల రోజులపాటు ఈ నమాజులో పఠిస్తారు. -పండుగకు సన్నాహాలు.. ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ పండుగ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రెండు రోజుల్లో ఈ



పండుగను జరుపుకునే అవకాశం ఉంది. ఆకాశంలో నెలవంక చంద్రుడు కనిపించిన తర్వాత మరుసటి రోజు ఈ పండుగను జరుపుకుంటారు. పండుగ రోజు ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ఐక్యమత్యంగా సన్నాయి వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తమ సమీపంలోని ఈ ప్రార్ధన స్థలాలైనా ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక రెండు రకాతుల పండుగ నమాజులు చదువుతారు. తర్వాత ఈ నమాజులు చదివి తమ క్షేమం కోసం అల్లాహను వేడుకుంటారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. నమాజ్ అనంతరం ఇండ్ల వద్దకు వెళ్లి తీపి వంటకాలు ఆరగిస్తారు. కుల మతాల అతీతంగా ప్రతి ఒక్కరిని ఆ లింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటారు.



# ఈద్గా పరిసర ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపు

గోదావరిఖని మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):-



రామగుండం నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ (ఎఫ్ ఏ సీ) జె.అరుణ శ్రీ మరియు డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి ఆదేశంతో సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా శనివారం రోజున 11వ డివిజన్లోని పోరింక్ లైన్ వద్ద గల ఈద్గా పరిసర ప్రాంతాలలో గల ముళ్ళ పొదలను బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో ప్రత్యేక ప్రార్థన కోసం వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిసర ప్రాంతాన్ని శుభ్రపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ వార్డ్ ఆఫీసర్ మంగతో పాటు డివిజన్ సానిటరీ సూపర్వైజర్ ఆడెపు శ్రీనివాస్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

గోదావరిఖని మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):-

రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండల కేంద్రం సమీపంలో బైక్ పై వెళుతున్న వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలయ్యాడు.అటుగా కారులో వెళుతున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆ ప్రమాద సంఘటనను గమనించి వెంటనే అక్కడ ఆగిపోయాడు.తీవ్ర గాయాల పాలైన వ్యక్తికి స్థానికుల సహాయంతో ప్రథమ చికిత్స చేసి స్థానిక పోలీసులకు,108 అంబులెన్స్ కు కాల్ చేసి పిలిపించారు.వెంటనే గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మానవత్వాన్ని చాటుకున్నారు.తిరిగి వైద్యులకు కాల్ చేసి గాయపడిన బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.




# ఘనంగా ముందస్తు ' ఉగాది ' సంబరాలు

గోదావరిఖని మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):-

గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ముందస్తుగా ఉగాది సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించినటువంటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా విద్యార్థులందరికీ విశ్వావాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ,ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్క విద్యార్థి వారు అనుకున్నటువంటి ఆశయాలను కొత్త పుంతలు తొక్కుతూ, ఉత్సాహంతో ఎటువంటి ఒడిదుడుకులు ఎదురైనా వాటిని చేధిస్తూ వారి యొక్క లక్ష్యాన్ని చేరుకోవాలని కోరుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని షడ్రుషుల సమ్మేళన అయినటువంటి ఉగాది పచ్చడిని దాని యొక్క విశిష్టతను విద్యార్థులందరికీ కూడా చాలా చక్కగా వివరించారు. తదానంతరం తెలుగు విభాగం వారు ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థికి ఉగాది పచ్చడి యొక్క విశిష్టతను మరియు పంచాంగ శ్రవణం వినిపించడం జరిగింది. కళాశాల విద్యార్థులందరూ విద్యలో రాణించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా,తెలుగు విభాగం అధ్యాపకులు సమత, అరుణ మరియు అధ్యాపక, అధ్యాపకేతర బృందం,విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.




# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు..

దేవరకద్ర, మార్చి 29 (ప్రజా అక్షరం న్యూస్)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ లో శనివారం సాయంత్రం ఉపవాస దీక్షలున్న ముస్లిం సోదరులకు హైదరాబాద్ కు చెందిన డాక్టర్ జాహిద్ అలీ ఇఫ్తార్ విందు ఇచ్చారు. అలాగే కౌకుంట్ల మండల కేంద్రంలో ఉపవాస దీక్షలున్న ముస్లిం సోదరులకు నంద్యాల మహిమూద్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే..

దేవరకద్ర, మార్చి 29 (ప్రజా అక్షరం న్యూస్)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని చిన్నచింతకుంట మండల కేంద్రంలో శనివారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో దేవరకద్ర ఎమ్మెల్యే, జిల్లా డిసిసి అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రత్యేక అని అన్నారు. అలాగే ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వీరప్పయ్య స్వామి దేవస్థానంలో ప్రతిష్టాపనకు మంటపాలు సిద్ధం..


దేవరకద్ర, మార్చ్ 29 (ప్రజా అక్షరం న్యూస్)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో ఆదివారం నుండి ప్రారంభమయ్యే ప్రతిష్టాపన మహెూత్సవాలను పురస్కరించుకొని శనివారం రాత్రి దేవాలయంలో మంట పాలను సిద్ధం చేశారు. ఏప్రిల్ 1 వరకు దేవస్థానంలో ఈ ప్రతిష్టాపన మహెూత్సవాలు జరగనున్నాయి. దీనికి గాను దేవస్థానాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. పట్టణ ప్రజల సంయుక్త ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ రీతిలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.



# చిట్యాల కవులకు ఉగాది విశిష్ట పురస్కారం:

**చిట్యాల , మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):**



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన పలువురు కవులు, రచయితలకు ప్రమోద సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన ఉగాది పురస్కారాలు అందివ్వనున్నట్లు ఆ సంస్థ బాధ్యులు కందిమల్ల కృష్ణారెడ్డి, తాదూరి చంద్రం లు ఒక ప్రకటనలో తెలిపారు. తమ కవితలతో, రచనలతో సమాజాన్ని మేల్కొల్పుతూ,

ఉత్సాహపరుస్తూ స్ఫూర్తినందిస్తున్న మిర్యాల ప్రకాష్, సాగర్ల సత్తయ్య, పాటి మోహన్ రెడ్డి, సర్దార్ బహదూర్ సింగ్ లకు ఈ పురస్కారం ఇవ్వనున్నట్లు తెలిపారు..

# తై బజార్ వేలంపాట నిర్వహణ.

**దౌల్తాబాద్ మార్చి 29(ప్రజా అక్షరం )**

దౌల్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో తైబజార్ వేలంపాట మండల స్పెషల్ అధికారి సయ్యద్ గఫుర్ ఖాద్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. తై బజార్ వేలంపాటలో బోరింగ్ శ్రీనివాస్ 401600 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ వేలంపాటలో ముగ్గురు సభ్యులు 10000 రూపాయలు డిపాజిట్ చేసి చివరకు హోరా హోరుగా వేలంపాటలో బోరింగ్ శ్రీనివాస్ కూరగాయల మార్కెట్ ను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, కారోబార్ ముక్కెర మహేష్, ముత్యంగారి సతీష్, మార్కంటి నర్సింలు,జాలిగామ శివ, ముకుందం,బోట్కా రాములు, తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేట మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**షేక్.చాంద్ టిఆర్ఎస్ పౌండర్ రామన్నపేట**

**టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు**

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్**

**రామన్నపేట మార్చి 29 (నోముల శంకర్) ప్రజా అక్షరం ప్రతినిధి**



రామన్నపేట మండల ప్రజలకు పరిసర గ్రామ ప్రజలకు అధికారులకు వివిధ పార్టీల నాయకులకు పత్రికా మిత్రులకు తెలంగాణ ఉద్యమకారులకు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఉగాది శుభాకాంక్షలు మీరు మీ కుటుంబాలు నూతన తెలుగు సంవత్సరం నుంచి ఆర్థికంగా ఆనందంగా ఆరోగ్యంగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు రాబోయే రోజుల్లో రామన్నపేట మండలంలో పార్టీని బలోపేతం చేస్తానని తెలుపుతూ మీ షేక్.చాంద్ టిఆర్ఎస్ ఫౌండర్ రామన్నపేట టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుల కోసం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్

# తెలంగాణ సీఎం,మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ట్రాన్స్ జెండర్స్

**గోదావరిఖని మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు ట్రాన్స్ జెండర్ ల కోసం ప్రభుత్వం చర్చపై మాట్లాడుతుండగా బీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి అవమానకరంగా ప్రవర్తించారని రామగుండం నియోజకవర్గం ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ తీవ్రంగా నిరసిస్తూ వారి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిచో బిఆర్ఎస్ నేతల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద ట్రాన్స్ జెండర్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కవితమ్మ ,ఉపాధ్యక్షులు ఇజ్జిరి కామేశ్వరి, నిషా, పింకీ ,రజిని ,నర్సమ్మ ,వెన్నెల, కావ్య ,దుర్గ, నీలిమ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మండల ఉపాధ్యక్షుడు

**తుర్కపల్లి మార్చి 29 ప్రజా అక్షరం న్యూస్**

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు శనివారం కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు బొత్త రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ,ఓ బి సి గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి తిరుపతి, కుంభ వెంకటేష్, ఆవుల వెంకటేశం, ఆవుల కృష్ణమూర్తి ,ఆలేటి శ్రీశైలం, బ్యాగరి అశోక్ బొత్త నకయ్య, బొత్త మామిడి శెట్టి మహేష్ బొత్త మల్లయ్య కొత్త దయానంద్ కూతురు సత్తయ్య ,కుమ్మరి బాల నరసింహ పాల్గొన్నారు



# యుగాది ఉగాది సత్య ఆత్మీయ పురస్కారం 2025

**రామన్నపేట మార్చి 29**

ఆత్మీయ అభినందన పత్రం సంచలన నిజాల వేదిక సత్య న్యూస్ ఛానల్ నల్లగొండలో నిర్వహించిన ఉగాది సత్య ఆత్మీయ పురస్కారం కార్యక్రమంలో భాగంగా గడ్డం శీను కి వాగ్గేయకారుడు రంగంలో చేసిన అవిరల కృషి కి గాను ఉత్తమ ఆత్మీయ పురస్కారం అందజేస్తూ ఆత్మీయ అభినందన పత్రం. హృదయపూర్వకంగా బహుకరించడం అయినది. సదా మీ ఉన్నతని కోరే సత్య న్యూస్ ఛానల్



# చిట్యాలలో రోడ్డు డివైడర్ను ఢీ కొట్టిన లారీ:

**చిట్యాల, మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):**

చిట్యాల పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి 65 పై శనివారం భారీ ప్రమాదం తప్పింది. పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జాతీయ రహదారి క్రాసింగ్ వద్ద ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు రోడ్డు దాటుతుండగా విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ వేగంగా వచ్చి ఒక్కసారిగా బైకును తప్పించే క్రమంలో ఎదురుగా ఉన్న డివైడర్ను ఢీకొట్టింది. దీంతో అక్కడున్న ప్రజలు ఒక్కసారిగా భారీ ప్రమాదం జరిగిందేమోనని భయభ్రాంతులకు లోనయ్యారు. కాసేపు తేరుకున్నాక ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనలో బైక్ పై వెళుతున్న వ్యక్తులకు స్వల్ప గాయాలైనట్లు తెలుస్తుంది. ఆ సమయంలో ఎదురుగా వాహనాలు వచ్చుంటే భారీ ప్రమాదమే జరిగి ఉండేదని పలువురు చర్చించుకుంటున్నారు. నిత్యం రద్దీతో ఉండే రోడ్డు క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్ లేకపోవడంతో పాటు వాహనాల వేగాన్ని నియంత్రించే భారీకేట్లు లేకపోవడం కూడా సంఘటన జరగడానికి గల ప్రధాన కారణంగా తెలుస్తుంది. వెంటనే స్థానిక పోలీసులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు..



# ప్రభుత్వ పథకాల అమలుపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సర్వే

**గోదావరిఖని మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**



గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -2,3 ల ఆధ్వర్యం లో జరుగుతున్న స్పెషల్ క్యాంపు శనివారంతో 6వ రోజు కి చేరుకుంది, ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల మీద ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ల చేత సర్వే నిర్వహింపచేయడం జరిగిందని ప్రిన్సిపాల్ డా.జై కిషన్ ఓఝా తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న పథకాలను వివరించడం,ఉపయోగించు కుంటున్నారో లేదో తెలుసుకునే ప్రయత్నం చేయడం సంతోషంగా ఉందని ప్రోగ్రామ్ ఆఫీసర్ లు డా. నరేష్, డా.కిరణ్మయి లు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో డా. సుబ్బారావు, డా.సురేష్, డా. అజయ్,సారయ్య,అరుణ, నాగమణి మరియు అధిక సంఖ్య లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# వాహన తనిఖీలో పట్టుబడ్డ ఐదు కేజీల నిషేధిత గంజాయి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, (ప్రజా అక్షరం) మార్చి 29:**

మణుగూరు హనుమాన్ టెంపుల్ క్రాస్ రోడ్ వద్ద మణుగూరు ఇంచార్జ్ ఎస్సై రాజ్ కుమార్ మరియు మణుగూరు పోలీసు సిబ్బంది పుల్లందాస్ సత్యనారాయణ, రవీందర్, ప్రవీణ్ వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనం పై అశ్వాపురం వైపు నుండి మణుగూరు వైపు వేగంగా వెళ్తుండడంతో వారిని అడ్డుకుని తనిఖీ చేసి వారి వద్ద నిషేధిత గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితుల నుండి 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులు ఇద్దరు సీలేరు వద్దనున్న నాగులూరు ప్రాంతం నుండి త్రిమూర్తులు అనే వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల్లో విద్యార్థులకు మరియు ఇతర వ్యక్తులకు అమ్ముదామని బైక్ మీద వయా భద్రాచలం మణుగూరు, వరంగల్ మీదుగా వెళుతూ పోలీసులకు పట్టుబడ్డారు. నిందితులు భీమిశెట్టి మహేష్ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల, షేక్ ఉమర్, ఘట్ కేసర్, హైదారాబాద్ మరియు సీలేరు ప్రాంతానికి చెందిన త్రిమూర్తులు(పరారీలో ఉన్నాడు) గా గుర్తించారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు లక్ష రూపాయలు వరకూ ఉండవచ్చని భావిస్తున్నారు. నిందితుల ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు సిఐ సతీష్ కుమార్ తెలిపారు.







# బాధితుడికి ఎల్ ఓసి అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే..

**దేవరకద్ర, మార్చి 29 (ప్రజా అక్షరం న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి శనివారం మూసాపేట్ మండలం చక్రాపూర్ గ్రామానికి చెందిన శివప్రసాద్ కు రూ.2,50,000ల ఎల్ఓసిని అందజేశారు. చక్రాపూర్ గ్రామానికి చెందిన జగదీష్ కుమారుడు శివప్రసాద్ న్యూరో సంబంధిత ఆపరేషన్ కోసం నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే బాధితుడు శివప్రసాద్ కు ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన ఈ ఎల్ఓసిని వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అందజేశారు.



# మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

## సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక

**వలిగొండ మార్చి 29 ప్రజా అక్షరం ప్రతినిధి**

ఏప్రిల్ మాసంలో జరుగు మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక వలిగొండ మండల నాయకులు పిలుపునిచ్చారు,శనివారం మండల కేంద్రంలో సాయిని యాదగిరి అధ్యక్షతన జరిగిన ఐక్యవేదిక సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీన మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో వెలుగు ఆఫీస్ కార్యాలయం ఆవరణలో సన్నాహక సమావేశం మధ్యాహ్నం పన్నెండు గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి బాబు జగ్జీవన్ రామ్ జ్యోతిబాపూలే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ల అభిమానులు దళిత,గిరిజన,బీసీ, ప్రజా సంఘాల నాయకులు హాజరుకావాలని తెలిపారు, ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిబాపూలే, ఏప్రిల్ 14న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ల జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని 14వ తేదీన మండల కేంద్రంలో భారీ సభను నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక నాయకులు సిర్పంగి స్వామి,సంగిశెట్టి క్రిస్టఫర్,శీలం స్వామి,దుబ్బ దానయ్య, పెరుమాండ్ల యాదగిరి,రాపోలు పవన్ కుమార్, పల్లెర్ల రామచంద్రం,ఎల్లంకి మహేష్, సంగిశెట్టి విజయ్,పోలెపాక శంకర్, ఎర్ర మహేష్, ఎడవెల్లి అనిల్ కుమార్,పోలేపాక మత్స్యగిరి, కందుల అంజయ్య,సుద్దాల సాయికుమార్,వెంకటగల్ల శంకర్,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం నూతన కమిటీ ఎన్నిక

**వలిగొండ మార్చి 29 ప్రజా అక్షరం ప్రతినిధి**



మండల పరిధిలోని దాసిరెడ్డి గూడెం గ్రామంలో శనివారం నాడు శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అధ్యక్షుడుగా దంతూరి పరమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడుగా ఫకీరు అనంతరెడ్డి, రాపోలు రవిశంకర్, ప్రధాన కార్యదర్శిగా కూనుపురి శ్రీశైలం, సహాయ కార్యదర్శిగా రాపోలు గోపి, కోశాధికారిగా బాలగోని మధు గౌడ్, ప్రచార కార్యదర్శిగా రావుల చంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా నారి సత్తయ్య,పాలోజు బ్రహ్మాచారి, శ్యామల పాపయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు గ్రామ ప్రజల సహకారంతో రాబోయే శ్రీరామనవమిని ఘనంగా నిర్వహిస్తామని అదేవిధంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొమిరెల్లి సంజీవరెడ్డి, బందారపు లింగస్వామి గౌడ్, దంతూరి సత్తయ్య గౌడ్,దంతూరి యాదయ్య గౌడ్, కూనపురి చంద్రయ్య, గోద అచ్చయ్య గౌడ్,పాలోజు బ్రహ్మాచారి, పాలోజు రాజయ్య,దంతూరి నరేష్ కుమార్ గౌడ్, గోధుమగడ్డ జంగారెడ్డి,కూనపురి స్వామి,రాపోలు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ పాఠశాలలో నూతన తెలుగు వేడుకలు

**వలిగొండ మార్చ్ 29 ప్రజా అక్షరం ప్రతినిధి**

వలిగొండ పట్టణ కేంద్రంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తు తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు ఉగాది (యుగం) మరియు ఆది (కొత్త) అనే పదాల నుండి ఉద్భవించిన చంద్ర క్యాలెండర్ ప్రకారం కొత్త శకానికి నాంది పలుకుతుంద అని చెప్పారు. పిల్లలకు భక్ష్యాలు తీపి వగరు పులుపు కూడిన పచ్చడి అందరూ తాగారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ రెడ్డి,కొంతం బిక్షపతి,పాలకూర వెంకటేశం, బిమిడి కవిత, నవీన్ రెడ్డి,రమేష్,దయాకర్ సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు






## ఉగాది, రంజాన్ పండుగ ల శుభాకాంక్షలు..

దేవరకద్ర, మార్చి 29

(ప్రజా అక్షరం న్యూస్)



దేవరకద్ర మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ గోవర్ధన్ నాయి ఉగాది మరియు రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. సుఖ సంతోషాలతో, అందరూ కలిసిమెలిసి ఈ పండుగలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కుంభం

వలిగొండ మార్చ్ 29 ప్రజా అక్షరం ప్రతినిధి




నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డితెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పండుగను వైభవంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వా వసు నామ సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురారోగ్యాలు సంపదలు ఆనందాలు నిండాలని ఆకాంక్షించారు.

తెలుగు సంస్కృతి సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలి అన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరు సంప్రదాయబద్ధంగా ఉగాది పండుగను జరుపుకోవాలని తెలిపారు.

## మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన ఏజేఆర్

వలిగొండ మార్చ్ 29 ప్రజా అక్షరం ప్రతినిధి



మండల పరిధిలోని ప్రజలకు ఏ జె ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పండుగను వైభవంగా జరుపు కోవాలని ఆయన ఆకాంక్షించారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, షడ్రుచుల ఉగాదితో ప్రారంభ మయ్యే శ్రీ విశ్వా వసు నామ సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురారోగ్యాలు సంపదలు ఆనందాలు నిండాలని ఆకాంక్షించారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలి అన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరు సంప్రదాయబద్ధంగా ఉగాది పండుగను జరుపుకోవాలని తెలిపారు.

## మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన యుగేంధర్ గౌడ్

వలిగొండ మార్చ్ 29 ప్రజా అక్షరం ప్రతినిధి




మండల పరిధిలోని ప్రజలకు స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పండుగను వైభవంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, షడ్రుచుల ఉగాదితో ప్రారం భమయ్యే శ్రీ విశ్వా వసు నామ సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురారోగ్యాలు సంపదలు ఆనందాలు నిండాలని ఆకాంక్షించారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలి అన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరు సంప్రదాయబద్ధంగా ఉగాది పండుగను జరుపుకోవాలని తెలిపారు.

## మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన తహసిల్దార్

వలిగొండ మార్చ్ 29 ప్రజా అక్షరం ప్రతినిధి



మండల పరిధిలోని ప్రజలకు తహసిల్దార్ పరిగి శ్రీనివాసరెడ్డి తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగను వైభవంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్ని శుభాలు కలగాలని,

షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వా వసు నామ సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురారోగ్యాలు సంపదలు ఆనందాలు నిండాలని ఆకాంక్షించారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలి అన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరు సంప్రదాయబద్ధంగా ఉగాది పండుగను జరుపుకోవాలని తెలిపారు.

## మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు.

దౌల్తాబాద్ మార్చి 29( ప్రజా అక్షరం)



మండల పరిధిలోని ప్రజలకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగను వైభవంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వా వసు నామ సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురారోగ్యాలు సంపదలు ఆనందాలు నిండాలని ఆకాంక్షించారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలి అన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరు సంప్రదాయబద్ధంగా ఉగాది పండుగను జరుపుకోవాలని తెలిపారు.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన.

### నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య

రామన్నపేట మార్చి 29 (నోముల శంకర్) ప్రజా అక్షరం ప్రతినిధి

రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన జోగుల రాజ మల్లయ్య దశదినకర్మకు హాజరయ్యారు. రామన్నపేట మండలం బచూపాల గ్రామానికి చెందిన బొక్క కలమ్మ దశదినకర్మకు హాజరయ్యారు.



## ఆర్జీ వన్ ఏఐటియుసి హాస్పిటల్ ఇన్చార్జిగా మాదన మహేష్

గోదావరిఖని మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):-



గుర్తింపు సంఘం ఏఐటియుసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ ఏరియా హాస్పిటల్ ఇంచార్జీ గా బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్ ను నియమించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు ఒక సంయుక్త ప్రకటన లో పేర్కొన్నారు.గత కొన్ని రోజుల క్రితం జరిగిన ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్ మరియు పిట్ కార్యదర్శుల సమావేశంలో కేంద్ర కమిటీ అద్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్,అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య లు ముఖ్య అతిథులుగా హాజరై అతని నియామాకాన్నీ నిర్ణయించారని వారు తెలిపారు. మాదన మహేష్ ఆర్జీ వన్ ఓసిపి 5 లో హెచ్ ఇఎంఎం గా విధులు నిర్వహిస్తూ,ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కమిటీకి ఉపాధ్యక్షులు గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు.మాదన మహేష్ ఆర్జీ వన్ ఏరియాలోని కార్మికులకు సంబంధించిన హాస్పిటల్ కి చెందిన పలు సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళేందుకు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కి అనుసంధానంగా ఉంటాడని వారు పేర్కొన్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు వలిగొండ మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### జోగు అంజన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు

రామన్నపేట మార్చి 29 (నోముల శంకర్) ప్రజా అక్షరం ప్రతినిధి




ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు వలిగొండ మండల ప్రజలకు అధికారులకు వివిధ పార్టీల నాయకులకు తెలంగాణ ఉద్యమకారులకు పత్రికా మిత్రులకు ఉగాది శుభాకాంక్షలు ఈ నూతన తెలుగు సంవత్సరం నుంచి మీరు మీ కుటుంబాలు ఆర్థికంగా ఆరోగ్యంగా ఆనందంగా ముందుకు సాగాలని కోరుకుంటూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాబోయే రోజుల్లో ఉద్యమకారుల ఫోరం తరపున వారి హక్కుల సాధన కోసం ఎలాంటి పిలుపునిచ్చిన ముందుండి పోరాటం చేస్తానని తెలుపుతూ రాబోయే రోజుల్లో ఉద్యమకారుల ఫోరం నుంచి డాక్టర్ చీమ శ్రీనివాస్ కి ఎమ్మెల్సీ పదవి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని అలాగే నిజమైన ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చి ఉద్యమకారులకు ప్రతినెల 25 వేల రూపాయల పింఛన్ 250 చదరపు గజాల స్థలము రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరుతూ మీ జోగు అంజన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు

## కనకదుర్గ ఆలయ ఆదాయం 87,660:

చిట్యాల, మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):

చిట్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ హుండీని శనివారం దేవాదాయ శాఖ పరిశీలకురాలు సుమతి పర్యవేక్షణలో ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, పాలకవర్గ సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలోని మొత్తం ఐదు హుండీలలో తేదీ 7-8-2024 నుండి 29-3-2025 వరకు భక్తులు వేసిన డబ్బులను లెక్కించారు. మొత్తం 87,660 రూపాయలు నగదు వచ్చినట్లు ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి జి. మమత, మున్సిపల్ అధికారి మేడబోయిన శ్రవణ్, పోలీస్ శాఖ అధికారి నాగరాజు, జె సత్యనారాయణ, ఆలయ పాలకవర్గ సభ్యులు బుద్ధ విమల, గంజి వెంకటేశం, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారం లింగయ్య, జిట్ట సాయిలు, పాటి మాధవరెడ్డి, పొన్నం లక్ష్మయ్య లు పాల్గొన్నారు..



## ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చిట్యాల కాంగ్రెస్ నాయకులు:


చిట్యాల , మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ను శనివారం చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేష%శీ% లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు..



## తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతా రైతులకు వెంటనే రుణమాఫీ నిధులు జమ చేయాలి:

చిట్యాల , మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):



చిట్యాల పట్టణ కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో ఖాతాలు ఉన్న రైతులందరికీ వెంటనే రైతు రుణమాఫీ నిధులు వారి ఖాతాలో జమ అయ్యే విధంగా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా నాయకులు అశోక్ డిమాండ్ చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు పేరుతో ఉన్న ఈ బ్యాంకు జనవరి 1 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా పేరు మార్చడంతో ఆ బ్యాంకుకు సంబంధించిన ఐఎఫ్ఎస్సి కోడ్ మారింది. దాంతో ఈ బ్యాంకులో ఎన్నో ఏళ్లుగా ఖాతాలు ఉన్న రైతులు ఐఎఫ్ఎస్సి కోడ్ పాతదే ఉండడంతో సాంకేతిక సమస్య ఏర్పడి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రైతు రుణమాఫీ నిధులు వారి ఖాతాలలో జమ కాలేదని, వెంటనే సాంకేతిక సమస్యను పరిష్కరించి ఈ బ్యాంకు లో ఖాతాలు ఉన్న రైతులకు రైతు రుణమాఫీ నిధులను వారి ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు.

## ఘనంగా వెలిమినేడు లో టిడిపి ఆవిర్భావ దినోత్సవం:

చిట్యాల, మార్చి 29 (ప్రజా అక్షరం ప్రతినిధి):



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోడే సైదులు గౌడ్, లోడే చిరంజీవి, పబ్బు గోపాల్, కానుగుల విష్ణు, లోడే నిఖిల్ గౌడ్, వట్టిపల్లి అంజయ్య, చిన్నం శివ, లోడే యశ్వంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలకు ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జిఎంఆర్..

దేవరకద్ర, మార్చి 29 (ప్రజా అక్షరం న్యూస్)



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఉగాది, రంజాన్ పండుగల శు భాకాంక్షలు తెలిపారు. సుఖ సంతోషాలతో, అందరూ కలిసిమెలిసి ఈ పండుగలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విశ్వా వసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే ఈ విశ్వా వసు నామ సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లి విరియాలని ఆయన కోరారు. అలాగే పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను ముస్లిం సోదరులు ఐకమత్యంగా కలిసికట్టుగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఎప్పుడు ఆ అల్లా మనందరినీ చల్లగా చూడాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు.

## నేడు కురుమూర్తి స్వామి దేవస్థానంలో ఉగాది వేడుకలు..

### -హాజరుకానున్న దేవరకద్ర ఎమ్మెల్యే..

దేవరకద్ర, మార్చి 29 (ప్రజా అక్షరం న్యూస్)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిన్న చింతకుంట మండలంలో నున్న శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో ఆదివారం సాయంత్రం జరుగు ఉగాది వేడుకల్లో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొంటున్నట్లు దేవరకద్ర మండల సోషల్ మీడియా కన్వీనర్ గోవర్ధన్ నాయి శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆరోజు సాయంత్రం 4 గంటలకు దేవస్థానం ఆవరణలో జరిగు పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. కావున ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని గోవర్ధన్ నాయి కోరారు.

Printed, Published and owned by bhupathi; Srinivas , H.NO-1-111,village burugupally, Mandel Rajapet,District Yadhagiri Bhuvanagiri, Telangana-508105 Editor; BhupathiSrinivas, RNA Tel Tel 20684